రాజకీయంగా ఇరుకున పెట్టేందుకే..

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్

- ఇదంతా బడేమియా.. చోటేమియా పనే..
- పాలమూరులోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన గులాబీ పార్టీ శ్రేణులు
- ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం
- నిరసనకారుల అరెస్టు, పీఎస్‌కు తరలింపు

జడ్చర్ల : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా జడ్చర్లలో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను రాజకీయంగా ఇరుకున పెట్టేందుకే అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేస్తే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయొచ్చని బడేమియా మోదీ, చోటేమియా సీఎం రేవంత్ కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈడీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఎన్నికలకు ముందు కవితను అరెస్ట్ చేసి రాజకీయంగా లబ్ధిపొందేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ .. మోదీ, రేవంత్‌లకు భయపడే పార్టీ కాదని స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకముందని, ఎలాంటి మచ్చలేకుండా కవిత బయటికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హన్వాడ ఎంపీపీ బాలరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు రవికిషన్‌రెడ్డి, అనంతరెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల శివకుమార్, నవకాంత్, పాల సతీశ్, జహంగీర్, ప్రతాప్‌నాయక్, వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్లలో రాస్తారోకో

జడ్చర్ల, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జడ్చర్లలోని అంబేద్కర్‌చౌక్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించడంతో అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కోలేక రాజకీయ కుట్రలో భాగంగా కవితను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ, మోదీ డౌన్‌డౌన్ అంటూ నినదించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో పీఎస్‌కు తరలించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, రఘు రాంగౌడ్, లత, చైతన్య, దేవా, రాంమోహన్, ఇంతియాజ్‌ఖాన్, మురళి, శంకర్‌నాయక్, కొండల్, పర్మటయ్య, కరాటే శ్రీను, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : బీఆర్ఎస్ శ్రేణులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

దేవరకద్రలో..

దేవరకద్ర, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం దేవరకద్రలో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై రాజకీయ కక్షతో కవితను అరెస్టు చేయించిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీపీ రమాదేవి ఆరోపించారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న క్రమంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రం వేధింపులకు గురిచేస్తున్నదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దేశపూర్వకంగానే అరెస్టు

ధన్వాడ, మార్చి 16 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశపూర్వకంగానే అరెస్టు చేశాయని బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌రెడ్డి, కొండారెడ్డి, చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు తరిమికొడతారని అన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే..

భూత్పూర్, మార్చి 16 : రాజకీయంగా దెబ్బతీసేందుకే ఎమ్మెల్సీ కవితను చట్ట వ్యతిరేకంగా అరెస్టు చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్ నారాయణగౌడ్ ఆరోపించారు. కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ శనివారం భూత్పూర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టి చౌరస్తాలో ర్యాలీని నిర్వహించారు. మోదీ డౌన్ డౌన్, ఈడీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏకమై బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని.. వారి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, శివరాజు, అశోక్‌గౌడ్, సురేశ్, సత్యం, నర్సింహులు, గడ్డం రాములు, అజీజ్, జాకీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

భూత్పూర్ చౌరస్తాలో నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

- ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పూజలు చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, మార్చి 16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి చెందాయని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జంగమయ్యపల్లిలో శనివారం నిర్వహించిన అభయాంజనేయస్వామి, నవగ్రహ, బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠానోత్సవాల్లో వారు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని, పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మూడెమోని నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 16 : నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా శనివారం క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. పీయూ రూసా నిధులు రూ.100 కోట్లు తీసుకొచ్చామని, పీయూలోనే ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎంను ఒప్పించమన్నారు. ఉర్దూ ఘర్ ఐదు అంతస్తుల భవన నిర్మాణానికి రూ.15 కోట్లు, షాదీఖానకు రూ.25కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని అన్న పూర్ణ క్యాంటీన్‌ను పరిశీలించి షెడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, నాయకులు వినోద్‌కుమార్, బెనహర్, సాదుల్లా, తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ 6న జాతీయ సదస్సు

- పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్

పాలమూరు, మార్చి 16 : పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 6వ తేదీన యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ తెలిపారు. 'ఎమర్జింగ్ ఇండియన్ ఎకానమీ గ్రోత్ అండ్ ప్రాస్పెక్ట్స్' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సదస్సుకు కీ నోట్ స్పీకర్‌గా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ ఎల్ఎన్.స్వామి హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం పీయూలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వీసీ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో టీ చింగ్, నాన్ టీచింగ్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ప్రవీణ, పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్, చైర్మన్ డా.చంద్రకిరణ్, వైస్ చైర్మన్ డా.కృష్ణయ్య, పీఆర్‌వో రవికుమార్, అర్జున్‌కుమార్, డా.శివకుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 16 : సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ ఉచిత కోచింగ్‌కు మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రవీంద్రనాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. 100మంది మైనార్టీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. యూపీఎస్సీ/(సిశాట్-2024-25) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశానికి రాష్ట్రంలో సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన అందరూ ఏప్రిల్ 12వ తేదీ వరకు www.tmreistelangana.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష ఏప్రిల్ 28న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అన్ని జిల్లా కేంద్రాల్లోని మైనార్టీ గురుకులాల్లో నిర్వహిస్తారు.

బహిరంగ ప్రకటన

నా క్లైంటు శ్రీమతి చంద్రమ్మ భర్త నర్సప్ప, నివాసము ఇంటి నెం.7-2-2/5/A, పరిమళగిరి, ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ అను వారు ఇచ్చిన సమాచారము మేరకు యావన్మందికి తెలియచేయునది ఏమనగా, ఇంటి నెం.7-2-2/2 కమలానెహ్రూ కాలని, ప్రేమ్‌నగర్‌లో గల ఇంటిని కొనదలచి సదరు ఇంటి యజమాని, శ్రీమతి కవిత తండ్రి జ్ఞానేశ్వర్, నివాసము కమలానెహ్రూ కాలని గారితో ఒప్పందము కుదుర్చుకొని కొంత డబ్బును సైతం ముట్ట చెప్పి రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సిద్ధపడినారు. సదరు ఇంటిపై ఎవరికైనా ఏలాంటి హక్కులు ఉన్నచో దస్తావేజుల సాక్షిగా ఈ క్రింది చిరునామాకు పది (10) రోజులలో సంప్రదించగలరు. ఇచ్చిన కాలపరిమితి ముగిసిన తరువాత ఏలాంటి ఆక్షేపణలు పరిగణనలోకి తీసుకొనబడవని ఈ ప్రకటన ద్వారా తెలుపుతున్నాము.
తేది: 16-03-2024
స్థలము : మహబూబ్‌నగర్.

నీలినర్సప్ప - అడ్వకేట్
పరిమళగిరి, న్యూప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్
సెల్ నెం. 9441544391

WANTED TEACHING & NON-TEACHING STAFF

Wanted Senior & Junior Lecturers to teach (Inter + EAPCET + NEET + Jee mains) for the following subjects specified. Salary is negotiable for the experienced and deserving candidates.

Subject	No.of posts	Subject	No. of posts	Non - Teaching staff
English	02	Physics	03	Tutors - 04
Telugu	01	Chemistry	03	Male wardens - 04
Sanskrit	01	Botany	01	Female wardens - 04
Maths	04	Zoology	01	Compter Operator- 01
Commerce	01	Economics	01	
		Civics	01	

Send your resume to the Principal or email: cvraman96@gmail.com or Whatsapp : 9010657875, 8686002333 on or before 25-03-2024.

C V RAMAN JUNIOR COLLEGE WANAPARTHY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి
కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లాలో నేటి నుంచి ఎన్నికల కోడ్
- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణ తేదీలు ప్రకటించడంతో జిల్లాలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలోని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలు కలిపి మొత్తం 4.78లక్షల ఓటర్లు ఉన్నారని, మొత్తం 554 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మూడు నెలలుగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించామని, విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా కొత్తగా 1,700 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. ప్రతినెలా కలెక్టర్ కార్యాలయంలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఓటరు జాబితాపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నామన్నారు. పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం మిషన్‌ల మొదటిస్థాయి పరిశీలనలు చేశామన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గురించామన్నారు. ప్రజల్లో ఎన్నికల పట్ల భరోసా, భద్రతను కల్పించేందుకుగాను కోస్గి, మద్దూర్, దామరగిద్ద, మక్తల్, నారాయణపేట తదితర ప్రాంతాల్లో రూట్ మార్చ్ నిర్వహించామని, పాత నేరస్థులు, రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తామన్నారు. డబ్బులు, మద్యం ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అడ్డుకునేందుకు ఐదుచోట్ల అంతరాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వాహనాల తనిఖీ చేపడతామన్నారు. రూ.50వేల కన్నా ఎక్కువ డబ్బులు తరలిస్తూ పట్టుబడితే వాటికి సంబంధించి డాక్యుమెంట్‌లు చూపాల్సి ఉంటుందన్నారు. లేనిపక్షంలో ఆ డబ్బును సీజ్ చేస్తామన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ఇప్పటికే రెండు కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకు వచ్చాయన్నారు.

నిబంధనలు పాటించాలి

మహబూబ్‌నగర్, మార్చి 16 : ఎన్నికల నిబంధనలు పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులను తొలగించాలన్నారు. వీసీలో అదనపు సీఈవో లోకేశ్‌కుమార్, సర్పరాజ్ అహ్మద్, ఎస్పీ హర్షవర్ధన్, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌వో కేవీవీ రవికుమార్ ఉన్నారు.

10 పాయింట్లు సాధించాలి

నారాయణపేట టౌన్, మార్చి 16: పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే వసతిగృహ విద్యార్థులు 10కి 10 పాయింట్లు సాధించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లో పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు కలెక్టర్ శ్రీహర్షను కలిశారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), మార్చి 16 : అడ్డాకులకు చెందిన ఫిరోజ్ గురువారం మూసాపేట జాతీయ రహదారిపై ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం దవాఖానకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఫిరోజ్‌ను ఆపరేషన్ థియేటర్‌కు తరలించడంతో అతడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఆవిర్భావ సంబురంలో వీసీ

జడ్చర్ల, మార్చి 16 : జడ్చర్లలోని బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని బొటానికల్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఆవిర్భావ సంబురాలకు పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గార్డెన్‌లో తిరిగి సైకిస్ మొక్కను నాటి నీళ్లు పోశారు. గార్డెన్‌కు అనుబంధంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధన, విద్యాకేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ, ప్రొఫెసర్ మాధవి, సదాశివయ్య, రమాదేవి, లత ఉన్నారు.

జాగ్రత్తగా నిర్వహించాలి

పాలమూరు, మార్చి 16 : ఇంటర్ స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంప్‌లో తగు జాగ్రత్తలతో మూల్యాంకనం నిర్వహించాలని క్యాంప్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ అన్నారు. శనివారం మొదటి స్పెల్ కు సంబంధించిన 6 సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమైందని ఆయన తెలిపారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- డీఈవో రవీందర్

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో రవీందర్

పాలమూరు, మార్చి 16 : జిల్లా వ్యాప్తంగా ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో రవీందర్ తెలిపారు. జిల్లా మొత్తంగా 59 పరీక్ష కేంద్రాల్లో 12,711 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా 59మంది చీఫ్ సూపర్‌వైజర్లు, 650 మంది ఇన్విజిలేటర్లను కేటాయించినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కనీస అవసరాలు, అత్యవసర చికిత్స కోసం వైద్య సేవలు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావొద్దని, గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట సీఎంవో బాలు యాదవ్, ఏఎంవో శ్రీనివాస్, హెచ్ఎంలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ కోర్సులు

పాలమూరు, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అమోదా కంపెనీ సీఈవో జార్జ్ జోసెఫ్‌తో ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డా.విజయకుమార్, తెలిపారు. దీంతో ఈ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు ఇంటి వద్దే ఉండి వివిధ రకాల సర్టిఫికెట్ కోర్సులను పూర్తి చేసే అవకాశం వస్తుందన్నారు. ముఖ్యంగా మెడికల్ ట్రాన్స్క్రిప్షన్, ట్యాలీ, ప్రైమ్ పికో అలోట్ అడ్వాన్స్ జావా వంటి సర్టిఫికెట్ కోర్సులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంలో నేర్చుకునే వీలు కలుగుతుందన్నారు. అనంతరం అమోదా కంపెనీ సీఈవో జోసెఫ్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఇంటర్న్స్ ప్రోగ్రాం ఇవ్వడం వల్ల విద్యార్థినులు స్టైఫండ్ పొందే అవకాశం ఉన్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్, జహాన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.విజయలక్ష్మి, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ కళమ్మ, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ లావణ్య, జబీన్, టీఎస్‌కేసీ మెంటర్ స్వరూప తదితరులు ఉన్నారు.

కూతురు కాపురానికి వెళ్లడం లేదని తండ్రి ఆత్మహత్య

నవాబ్‌పేట, మార్చి 16 : కూతురు కాపురానికి వెళ్లకపోవడంతో మనస్తాపానికి గురైన తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని కూచూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై అభిషేక్‌రెడ్డి కథనం మేరకు కూచూర్‌కు చెందిన బ్యాగరి హన్మంతు(46) కూతురు సోనీ ఇటీవల తన భర్త శ్రీనుతో గొడవపడి పుట్టింటికి వచ్చింది. ఈనెల14న శ్రీను పెద్ద మనుషులతో కూచూర్‌కు వచ్చి సోనీని కాపురానికి పంపాలని కోరాడు. వెళ్లమని చెప్పగా సోనీ వినకపోవడంతో హన్మంతు తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకులు వెంటనే జిల్లా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య జంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, మార్చి 16: విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, ఏఎస్సై శ్రీదేవి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం(ఆనంద నిలయం) విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి కీలకమన్నారు. తక్కువ మార్కులు వచ్చాయని కుంగిపోవాల్సిన అవసరం లేదన్నారు. రద్దీ ప్రదేశాలు, నిర్మానుష్య ప్రదేశాలలో ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు గురిచేస్తే షీ టీం పోలీస్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అమ్మాయిలకు షీ టీం ఎల్లప్పుడు అండగా, రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నిర్మల, బాలల సంరక్షణ సిబ్బంది శ్రావణ్‌కుమార్, షీ టీం సభ్యులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని కూలీ దుర్మరణం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 16 : నడుచుకుంటూ వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని కూలీ మృతిచెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. టూ టౌన్ ఎస్సై విజయ్‌కుమార్ వివరాల ప్రకారం మండలంలోని అల్లీపూర్‌కు చెందిన కొడిగంటి ఆంజనేయులు(52), భార్యా పిల్లలతో కలిసి జిల్లా కేంద్రంలోని సింధు హోటల్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు. రోజు మాదిరిగానే శనివారం హోటల్‌లో పని ముగించుకొని సాయంత్రం 5:30 గంటలకు తిరుగు పయనమయ్యాడు. బస్టాండ్‌కు వెళ్లేందుకు పోస్టాఫీస్ వద్ద రోడ్డు దాటుతుండగా వనపర్తి వెళ్తున్న ఆర్టీసీ బస్